4. నీడ ఖరీదు

# 5వ తరగతి - తెలుగు

Name -

## I.కింది పేరాని చదవండి.

కాసేపటికి సూర్యుడి దిశ మారింది. దాంతోపాటే చెట్టు నీడ కూడా జరుగసాగింది. అట్లా... అట్లా... ఆ నీడ ముసలాయన ఇంటి ఆవరణ వరకు జరిగింది. శివయ్య లేచి నిల్చున్నాడు.

చెట్టు నీడ పడ్డ ఇంటి వాకిట్లకు వెళ్ళి కూర్చున్నాడు. "శివయ్యా! ఇక్కడికి ఎందుకు వచ్చినవు? ఇట్ల ఇంకొకరి ఇంటి వాకిట్లకు వచ్చి కూర్చుంటవా? నడు... అవతలికి నడు" అన్నాడు పాపయ్య.

"అదేంది అట్లా అంటవు! నువ్వు నాకు అమ్మిన చెట్టు నీడలోనే కూర్చున్నా కదా!" అని శివయ్య అన్నాడు.

పిసినారి పాపయ్యకు కోపం నషాళానికి అంటింది. "నా ఇంటి వాకిట్లకు రావద్దన్నానా? ఎన్నిసార్లు చెప్పాలి! పో ... అవతలికి!" ముసలాయన మళ్లీ గట్టిగా కేకలు వేశాడు.

## సరియైన సమాధానంను క్లిక్ చేయండి.

**1.ఇంటి వాకిలి అంటే ఇంటి........ ప్రదేశం.**

ముందరి　　వెనుక　　పక్కన

**2.చెట్టు నీడ పడ్డ ఇంటి వాకిట్లకు వెళ్లి కూర్చున్నది ఎవరు ?**

పాపయ్య　　రామయ్య　　శివయ్య

**3.ఈ పాఠంలో పిసినారిగా పేరు పొందినది ఎవరు ?**

పాపయ్య　　రామయ్య　　శివయ్య

**4.పిసినారి పాపయ్య కోపం.................కు అంటింది.**

పాదాలకు　　చేతులకు　　నషాళం

**5. 'అవతలికి' అన్న పదానికి వ్యతిరేక పదం ఏమిటి ?**

లోపలకు　　బయటకు　　ముందుకు

పిల్లలూ..10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.

Designed By MAHESH MACHARLA.SGT.MPPS KOTHAPET O/C.JAGTIAL.